# ఎవరెంత?

## —మాలతీ చందూర్

"—పెళ్ళి కాలేదు. వయసులో వుంది. కుదురుగా వంట చేస్తుందంటావా?" అడిగింది శకుంతలమ్మగారు - డ్రయివర్ జార్జిని. ఆవిడ ఈ మాటే భర్తతో అన్నప్పుడు ఆయనకి కాస్త చిరాకు కూడా వేసింది.

"నీకేమో అనారోగ్యం. కోడలికీ, కూతుళ్ళకీ వంటరాదు. ఎవరో ఒకరు వంటకి దొరికిందనుకోక - ఈ ప్రశ్నలన్నీ దేనికి?"

"అది కాదండీ - ఏం సమస్య లొస్తాయోనని - మధ్య వయస్సు మనిషయితే"

"క్రిందటిసారి వంటావిడ పిల్లని ఎత్తుకు వచ్చింది - ఆ పిల్ల అన్నీ ఎంగిలి చేస్తోందని గొడవ పెట్టావే"

"పిల్లలు లేని- -" ఆగిపోయింది శకుంతలమ్మగారు భర్త మొహం చూసి.

ఆయన మొహం బీట్‌రూట్‌లా చేసుకున్నాడు. "నీ హిరణ్యాక్ష వరాలు తీర్చడం నాకు చేత కాదు. కావాలంటే పెట్టుకో - లేకపోతే నీ తిప్పలు నువ్వుపడు. వంట మనిషి లేదని అన్నావో - వూరుకోను" అన్నాడాయన తీక్షణంగా.

శకుంతలమ్మగారికి నెలకోసారి మైగ్రేన్, రెండేసి నెలలకోసారి ఆస్త్మా ఎటాకూ వస్తూంటాయి. బి.పి. కూడా వుంది. స్థూలకాయం. కోడలికి ఇద్దరు పిల్లలు. ఆ అమ్మాయి క్లబ్బులూ - మీటింగ్‌లూ అని తిరుగుతూ వుంటుంది. రెండో కొడుక్కి పెళ్ళికాలేదు. పెద్దల్లుడు మామగారి బిజినెస్‌లో పార్టనరే. ముగ్గురు పిల్లల్తో సహా అల్లుడూ కూతురూ ఈ ఇంట్లోనే వుంటూంటారు. రెండో కూతురు ఎం.బి.బి.ఎస్. ఆఖరి సంవత్సరంలో వుంది. విశాలమైన ఇల్లు - మేడ మీద ఎయిర్ కండిషన్డ్ గదులూ - అంతా బాగానే వుంది గాని, వండి పెట్టే మనిషి లేదు.

వాళ్ళింట్లో రకరకాల వంట మనుషులు - నాయర్ల దగ్గరనుంచి - అరవ మామీల దాకా - చాలా మంది బెజవాడ స్టేషన్‌లోని రైళ్ళలాగా వస్తూ పోతూ వుంటారు. శకుంతలమ్మగారి భర్త మూర్తిగారిది పెద్ద బిజినెస్. ఆయన దగ్గర ఇరవై ఏళ్ళుగా డ్రయివర్లు వున్నారు. మూడు కార్లు, ఇద్దరు డ్రయివర్లూ. డ్రయివర్లు ఇంత విశ్వాసంగా వున్న ఆ ఇంట్లో వంట వాళ్ళు రోడ్డుని క్రాస్ చేసినట్లు వస్తూంటారు, పోతూంటారు. ఇరవై ఏళ్ళుగా వున్న డ్రయివర్ జార్జి, కాస్త భారీగా వున్న అమ్మాయిని వంటకి తీసుకొచ్చాడు. పేరు రమామణి - ఆరోగ్యంగా, దృఢంగా వుంది. తెలివయిన పిల్లలాగానే వుంది. వినయంగా వుంది. కాస్త వెలిసిన పాలిస్టర్ చీర కట్టుకుని, గట్టిగా జడ వేసుకుని, రెండు చేతులకి పట్టుగాజులు వేసుకుని వుంది. ఆ అమ్మాయిలో పెద్దగా లోపాలు కనిపించలేదుగాని, శకుంతలమ్మగారికి ఏదో అసంతృప్తిగా వుంది. ఈ పిల్ల వంట చేస్తుందా? - అన్న అనుమానం కూడా కలిగింది.

"ఏం చదువుకున్నావ్?" అడిగింది శకుంతలమ్మగారు.

"వంట బాగా చెయ్యగలనండి" అంది రమామణి, ఆమె అడిగిన ప్రశ్నకి సూటి జవాబు ఇవ్వకుండా.

ప్రశ్నార్థకంగా చూస్తున్న శకుంతలమ్మగారివైపు చూసి - తలవంచుకుని "మా అమ్మ వంటలకి వెళ్తూంటుంది. అమ్మతోపాటు నేనూ వెళ్తుంటాను."

"అయితే - మీ అమ్మే రాకూడదా?" పట్టుకొమ్మ దొరికినట్లు అడిగింది శకుంతలమ్మగారు.

"మా నాన్నకి పక్షవాతం, కదలలేడు. అమ్మ - నాన్నపక్కన వుండాలి. అందుకని నేను వంట చేస్తానండి."

"అమ్మాయి చాలా బుద్ధిమంతురాలు. తెలివైంది. వాళ్ళమ్మతోపాటు వంటలకి వెళ్తాండేది నమ్మకస్తురాలండి. మీరు కనికరిస్తే ఆ బీద కుటుంబం వడ్డున పడుతుంది" అని జార్జి బతిమాలటం గుర్తుకొచ్చి, జార్జికీ ఈ పిల్లకీ ఏమన్నా సంబంధం వుందా అని శకుంతలమ్మగారి బుర్ర స్పీడుగా పరుగెత్తింది. జార్జికి అరవై దాటుతున్నాయి. మీసాలు మెలివేసుకుంటూ - గడకర్రలా తిరుగుతుంటాడు.

"ఇదిగో చీటికీ మాటికీ నాగాలు పెడితే వొప్పుకోను. ఇంటి కెళ్ళొస్తానని చెప్పి - వారం రోజుల దాకా రారు..."

"అట్టే అల్లా వెళ్ళదండి. మా ఇంటి దగ్గిరే వాళ్ళిల్లు-" అన్నాడు జార్జి.

"కింద రూమే చూసుకున్నావుగా. అందులో వుండు. నెలకో రోజు సెలవిస్తాను. పొద్దున్నే వండిపెట్టి



వెళ్ళి సాయంత్రం వంటకి మళ్ళీ వచ్చెయ్యాలి'' అంది శకుంతలమ్మగారు.

''అల్లాగేనండి. ఈ పూట నుంచి జేరనా, రేపు రమ్మన్నారా?'' అడిగింది రమామణి.

రాత్రికి మూర్తిగారు ఇద్దర్ని డిన్నర్‌కి పిల్చారు. క్లబ్ నుంచి తెప్పించడమా, ఇంట్లో చెయ్యడమా? అని మథన పడుతున్నారు. 'ఈ పిల్ల చేత చేయిస్తే సరిపోతుందని' అనుకొని ''వుండి పో'' అంది శకుంతలమ్మగారు.

''అట్లాగే వుంటానండి. కాని ఒక వంద ఎడ్వాన్సు కావాలి.''

''ఇంకా పనిలో జేరకుండానే?''

''మా నాన్నకి మందులు కొనాలి. ఇంట్లో రేషన్ తెచ్చుకోవాలి'' అంది రమామణి.

''మీకేం భయం లేదమ్మా - నా జీతంలో పట్టుకొందురు గాని-'' అన్నాడు జార్జి.

''నేను ఇంటి కెళ్ళనండి - జార్జికి యిస్తే చాలు - మా అమ్మకిచ్చేస్తాడు. నా బట్టలూ అవీ అతనే రేపు తెస్తాడు-'' అంది రమామణి.

శకుంతలమ్మగారికి ఏం చెప్పాలో తోచలేదు. వంద రూపాయిల నోటు జార్జి కిచ్చింది.

రమామణి చెంగుదోపుకుని గబగబ వంట ఇంట్లో ప్రవేశించి పది నిమిషాల్లో టీ కాచి పట్టుకొచ్చి యింటిల్లిపాదికి ఇచ్చింది.

''సాయంత్రం ఉప్మా చెయ్యనా? రవ్వ కనిపించింది. ఫ్రిజ్‌లో పచ్చిమిరపకాయలూ, అల్లం వున్నాయి'' అంటూ పిల్లలు స్కూలు నుంచి వచ్చే వేళకి వేడి వేడి వుప్మా చేసింది. పాలు ఎవరికి కావాలో, బూస్ట్ ఎవరికి కావాలో అడిగి పిల్లలందరికీ చకచక అన్నీ కలిపియిచ్చి, రాత్రి వంటలో ప్రవేశించి, ఎనిమిది అయేసరికి గులాబ్‌జామ్, బజ్జీలతో డిన్నర్ రెడీ చేసింది.

వంటింట్లో ఎక్కడేం సామాన్లు వున్నాయో - ఎవరినీ అడగలేదు రమామణి. అన్నీ తనే వెదుక్కుని చకచకా వంట చేస్తుంటే, శకుంతలమ్మగారు ఆ పిల్ల పాదాల వంక చూసింది, ఈ అమ్మాయి మనిషి అవునా కాదా - అన్న సందేహంతో. ఆ రాత్రి వంటిల్లు కడిగేసి, కింద గదిలో శకుంతలమ్మగారిచ్చిన చాప పరుచుకొని పడుకుంది రమామణి.

శకుంతలమ్మగారు ఆ అమ్మాయి పడుకునే దాకా, వోపిగ్గా చూసి ఆ తరువాత చప్పుడు కాకుండా ఆ గది బయట గొళ్ళెం పెట్టి - మేడ మీద కెళ్ళి పడుకొంది - అర్థరాత్రి వేళ ఈ అమ్మాయి ఇల్లు దోచుకుని వుండాయించేస్తుందేమోనన్న భయంతో. బయట వాచ్‌మేనూ, కుక్కా వున్నా కూడా ఆమెకి అనుమానంగానే వుంది. ముఖ్యంగా టామీ ఈ పిల్లని చూసి తోకాడించడంతో, అంతకుముందే కుక్కని మచ్చిక చేసుకుందేమోనన్న అనుమానం. ఆ రాత్రి ఇంట్లో అందరూ హాయిగా పడుకున్నారుగాని





శకుంతలమ్మగారికి బాగా నిద్రపట్టలేదు. రమామణి ఇంట్లో సామానంతా దోచుకుని పారిపోతున్నట్టు ఏమిటేమిటో ఆలోచనలు.


ఎప్పుడూ లేనిది శకుంతలమ్మగారు పాల లారీ శబ్దంతో కిందకి దిగివచ్చి రమామణి గదితలుపు గొళ్ళెం చప్పుడు కాకుండా తీసి, పైకెళ్ళిపోయి మళ్ళీ నిద్రలోకి జారుకుంది.

ఆ తరువాత అయిదారు నెలలపాటు ఆ ఇంట్లో

# రాత్రి

రాత్రైతే చాలు
సృష్టిని మొయ్యలేని దిగంతాలు
ఒక్కొక్క నక్షత్రాన్నే ఆకాశం మీద వొదిలించుకుంటాయి.
దిప్పగాళ్ళేసుకున్న చలిమంట
దిక్కు దిక్కుమంటూ ట్యూబ్‌లైట్ల వేపు చూస్తూంటుంది.
అందాకా ఇళ్ళలో దీపాలు కార్చే కిరణాశ్రు ప్రవాహాన్ని
ఏ స్విచ్చో కదిలి హఠాత్తుగా ఆపేస్తుంది
రేడియో వినిపించే సైగల్ స్వరాన్ని
కుక్కపిల్ల చేసే కీచు శబ్దాన్ని
గూర్ఖా గుప్పున వదిలే సిగరెట్ పొగని
గాలి సమాన భారంతో మోసి పంచిపెడుతుంది.
పరిమళించిన నిశ్శబ్దం మధ్య క్షణికళ్ళు
బాహ్యాంతర ప్రపంచాల్ని ఏకీకృతం చేస్తాయి.
ఇలాగే వుండిపోకూడదూ!
ఉండదు
ప్రతిసృష్టి పిలుపు విని ప్రతి ముక్కా పడమరకేసి పరిగెడుతుంది.
దొంగయుద్ధం చేసే సైనికుల్లాగ నెత్తురు కిరణాలు రంగంలోకి
వురుకుతాయి
దినం యుద్ధనౌక
రాత్రి నౌకల్ని మింగేసే విశాల ప్రశాంత సాగర గర్భం.
దినం క్షతగాత్ర.
రాత్రి నిద్రామగ్న సుశ్లోక సౌందర్యవతి.
రాత్రి వెంబడే దినం వచ్చిపడ్డంత ఖచ్చితంగా
దినం వెంబడే రాత్రీ వొస్తుంది.

— వాసు



అందరూ వంట మనిషి లేకపోవటం అనే భయం నుంచి బయటపడి పోయారు. రమామణిని అందరూ 'మణీ - మణీ' అని పిలిచేవారు. పనిమనిషి మానేస్తే ఆ లోటు ఎవరికీ తెలిసేది కాదు. మణి తెల్లారేసరికి వాకిట్లో ముగ్గేసి, సామాన్లు సింకులో తోమేసేది. తోటవాడి భార్యని పిలిపించి ఇల్లు తుడిపించి బట్టలు వుతికించి, లాండ్రీ బండీ వాడి చేత బట్టలు ఇస్త్రీ చేయించి, ఎవరి గదుల్లో వాళ్ళ బట్టలు పెట్టేసేది. సాయంత్రం అయితే పూలమనిషి దగ్గర పువ్వులు తీసుకుని, దేముడి పటాలకి వేసి, పళ్ళెంలో ఒక మూర పువ్వులు రెడీగా వుంచేది శకుంతలమ్మగారి కోసం.

'ఇంట్లోకి ఏం సరుకులు కావాలి? ఏం కూరలు వండాలి? ఏం టిఫిన్లు చేయాలి' - ఇవన్నీ లాంఛనానికి అడిగేది. తనే ఎవరికి ఏం ఇష్టమో వాళ్ళకి కావాల్సినట్టు వండి, టేబుల్ మీద సర్దేది. తమ ఇంటికొచ్చిన వాళ్ళు రమామణిని ఎత్తుకుపోతారేమోనని సదిలంగా చాలా జాగ్రత్తగా కనిపెడుతుండేది శకుంతలమ్మగారు.

ఇంట్లో అందరికీ మణితో రకరకాల అవసరాలు. శకుంతలమ్మగార్కి అరికాళ్ళ పోట్లు, రాత్రిళ్ళు క్రీము రాస్తే తప్ప నిద్రపట్టదు. పనిపిల్ల దీపం పెట్టకుండా నిద్రపోతోంది. కోడలు నాజూకుమంతురాలు. పెద్దకూతురుకి మొగుడి సేవతో సరిపోతుంది. చిన్న కూతురికి చదువు. పడుకునేంముదు రోజూ మణి ఆవిడ అరికాళ్ళకి కోల్డ్ క్రీమ్ మర్దన చేస్తుంది. ఆమె పడుకున్నాక కిందకెళ్ళి పడుకుంటుంది. ఒక్కోసారి చిన్నకొడుకు సూర్యం అర్ధరాత్రి దాటితేగాని ఇంటికి రాడు. మణి అప్పుడు వీధి తలుపు తీసి, భోజనం వడ్డించి అతను తిన్నాక పళ్ళెం తీసి వెళ్ళి పడుకుంటుంది.

'కోడలికీ కూతురికీ కూడా అప్పచెప్పని ఇంటి పెత్తనం మణి చేతికి అప్పచెప్పి, నిర్విచారంగా హాయిగా వున్నాను. మరోళ్ళయితే ఇంత స్వతంత్రంగా యిల్లు వంట మనిషికి అప్పచెబుతారా? తను కాబట్టి వంట పిల్లకి ఇంత స్వేచ్ఛ ఇచ్చింది' అనుకునేది శకుంతలమ్మగారు.

కాని, అప్పుడప్పుడు శకుంతలమ్మగారికి మణిని చూస్తే భయంగా వుండేది. ఎప్పుడూ విసుక్కోదు, కోపం తెచ్చుకోదు, ఎదిరించదు. ఎంత పని అయినా నోరు మెదపకుండా చేస్తుంది. ఈ అమ్మాయి తన భర్తని, ఇంట్లో మొగాళ్ళని బుట్టలో వేసుకోవాలని చూస్తున్నదా? 'సాలీకేళ్ళ వెండని ఈ పిల్ల, ఏ కారణం లేకుండా ఇంత అణకువగా ఎందుకుంటోంది? - అని నవలాసార్లు అపరాధ పరిశోధక నవల్లోని డిటెక్టివ్‌లాగా మణి పట్టు పడుతుందేమోనన్నట్టు చూసింది. ఆ అమ్మాయి ఇంట్లో వస్తువులు సర్దిపొందికగా వుంచేదే తప్ప కొట్టెయ్యలేదు. మొగవాళ్ళతో ఆఖరికి చిన్న కొడుకుతో కూడా చనువుగా మాట్లాడడం, ఎన్నడూ చూడలేదు. తను మటుకు ఆ పిల్లకు ఏం లోటు చేసిందని? నెలకి మూడొందలు జీతం - భోజనం, కాఫీ టిఫిను, నెలకో పాత చీర. 'ఏం తిన్నావు? ఏం చేశావని' ఎవరూ అడగరు. ఈ స్వేచ్ఛ అన్ని ఇళ్ళలో వుంటుం దా? అందుకనే మణి అంత అణకువగా వుంటోంది. అది తనలోని గొప్పతనం తప్ప, ఆ పిల్లలో పెద్ద ప్రత్యేకత లేదు - అని తనని - తనే మెచ్చుకుంటూండేది శకుంతలమ్మగారు.

మణి రాకతో శకుంతలమ్మగారి ఆరోగ్యం బాగానే వుంటుంది. మధ్యాహ్నం భోజనం అయ్యాక హాయిగా నిద్రపోయే అవకాశం కలుగుతోంది. ఫోన్ల గొడవంతా మణి చూసుకుంటుంది. ఎవరొచ్చినా, పోయినా మణి కనుక్కుంటుంది. జీతం పెంచమని గాని, పని ఎక్కువైందని కాని మణి అనగదు. బహుశా ఇంత జీతం ఇంకెక్కడా దొరకదేమో! అందుకే అంత నెమ్మదిగా వుంటోంది. అప్పట్లో వంటరి మనిషికే ఆరొందలిచ్చి పెట్టుకోడానికి తాను తయారుగా వుంది. కాని మూడొందలు అనేసరికి గబుక్కున వొప్పేసుకుంది. రెండొందలంకే వొప్పుకునేదేమో!

హాయిగా చల్లగా సాగిపోతున్న సంసారంలో ఒక ఆదివారం - కుటుంబంలోని అందరూ ఒకేసారి భోజనాలు చేస్తున్న టైములో మణి పిడుగులాంటివార్త వదిలింది. "అమ్మగారూ మీరింకో వంట మనిషిని వెతుక్కోండి" అని! ప్రక్కన బాంబుపడితే కూడా అంత ఖంగారుపడి వుండే వాళ్ళు కాదు.

"ఏమిటి?" అందరూ కోరస్‌లాగా ఒకేసారి అడిగారు.

"బుధవారం నుంచి నేను రానండి."

"ఏం? ఎందుకు రావు?"

"నాకు పెండ్లి."

"మూర్తిగారి నోట్లో అన్నం ముద్ద అలాగే వుండి పోయింది. దవడలు కదల్లేదు. "ఏం జరిగింది? ఏమన్నా అన్నావా?" భార్యని ప్రశ్నించారు.

"ఊరు విరిగి మంగలం మీద పడ్డదిట - నేను తేరగా దొరికాను. నేనెందుకంటానండి - కన్నబిడ్డలా చూసుకుంటుంటే" అంది శకుంతలమ్మగారు.

"మీరు నన్ను కన్న బిడ్డలాగా చూసుకుంటున్నారా? ఈ ఆరు నెలుగా మీ అమ్మాయిల్తో సమంగా

నాముకున్నారా? గుండెల మీద వేస్తున్నారని చెప్పండి?" అడిగింది మణి. ఆరు నెలలుగా ఒక్కసారి కూడా తన మాటకి ఎదురాడని వంట పిల్ల- అలా అడిగే సరికి శకుంతలమ్మ గారికి శివాలెత్తినట్లుంది.

"ఏమిటే నీ పొగరు, మాయింటి తిండి వంట బట్టే వొళ్ళు బలిసి..."

"ఆగండి- ఆగండి మీ యింట్లో బాగా తిని బలిశానా? ఈ ఆరు నెల్లో మీరెన్ని సార్లు వంట యింట్లో కొచ్చి, ఏమేమి మిగిలాయోనని చూసుకెళ్లారో జ్ఞాపకం చేసుకోండి. గిన్నెలన్నీ మూతలు తీసి చూసే వారు మర్చి పోయారా?"

"నా యిష్టం నా యిల్లు"

"మీ యిల్లే దానికి నేనేం అనటం లేదు. మీకన్న బిడ్డగా చూశానంటున్నారే. అందుకడుగుతున్నాను. కూర మిగిల్చారా, పప్పునదిలారా, పచ్చడివేసుకుతింటు న్నావా ఒక్కరోజన్నా —'అయ్యో' అని అన్నారా? అనుకున్నారా?"

"నన్ను వండు కొనవద్దన్నానా?"

"మీరంతా తిన్నాక, గ్యాస్ వెలిగించి, కూర వండుకోమనా? అలా వండుకున్న రోజుమీరు భరించ గలిగేవారా? మీ అరుణకి అన్నీ వేడిగా మూత పెట్టానో లేదో అని పదిసార్లు అడిగేవారే- మరి నా గురించి ఒక్క రోజున అడిగారా?"

శకుంతలమ్మ గారికి ఎలా జవాబు చెప్పాలో తెలియడం లేదు. మణి ఇలా నిలదీస్తుందని అనుకోలేదు. ఆ పిల్ల కూరవేసుకుతిన్న ప్రతిసారీ తనకి కచ్చగా వుండేది. ఊరగాయ వేసుకుంటే తృప్తిగా వుండేది.

"అసలు నీ ధోరణే మారిపోయింది. నేను అనుకుంటూనే వున్నాను. నువ్వు కొంప ముంచుతావని"

"పని మానేస్తే కొంప ముంచటమా?"

"అసలు నీకు నేను ఏం లోటుచేశాను? వుంటానికి గది, హాయిగా పెద్ద యిల్లు"

మళ్ళీ ఫకాలున నవ్వింది.

"నీ కెంత ధైర్యమే! నా ముందు అలా నవ్వుతావా?"

"అవునండి వుంటానికి గది యిచ్చారు. మీకు జ్ఞాపకం వుందా? మొదటి వారం రోజులూ బయట గొళ్ళెం పెట్టారు. నేను పారి పోతానేమోనని—"


"నీ కోసం నీ మంచి కోసం బయట గొళ్ళెం పెట్టాను". "లోపల ఘడియ లేనప్పుడు నాకు సేఫ్టీ ఏమిటండి? బయట గొళ్ళెం తీసి ఎవరు బడితే వారు లోపలికి రావచ్చు. కావాలంటే మీ సూర్యాన్ని అడగండి సామాను ఎత్తుకుని పారిపోతానేమోనన్న భయంతో బయట గొళ్ళెం పెట్టారు నా గురించి కాదు."

"ఇప్పుడదంతా దేనికి?" మూర్తిగారు గట్టిగా అడిగారు.

"సూర్యం గురించి కొన్ని నిజాలు మీరంతా విని ఆనందించాలని... బయట గొళ్ళెం తీసి లోపల వారికి హాయిగా పడుకోవాలని, చాలా ప్రయత్నించాడు. కదూ సూర్యం? నా కోసం ప్రత్యేకంగా కార్పెంటరీని పిలిచి, లోపల ఘడియ కూడా పెట్టించాడు. ఎందుకో తెలుసా?

## వీధి బడి

చింపిరి జుత్తూ చీమిడి ముక్కూ
చిట్టాముదం మొహమూ చెవిలో పోగూ
మెళ్ళో తాయెత్తూ మొల్లో రాగిబిళ్ళా
కలగలిసిన ఆ రూపం కడదాకా అపురూపం!
కసాయి మేకలా కాశెమ్మ పోతుళ్ళా
యిరగ్గట్టినచేతుల్తో యిద్దరు కింకరుల మధ్య
గింజుకుంటూ గిలగిలా తన్నుకుంటూ
నీమగంటి చెట్టుకింద యముడంటి అయ్యవారు
ఉరిమురిమి చూస్తే ఉచ్చపోసుకునే ప్రాయం!
కోదండం గోడ కుర్చీల బీభత్సం ముగిసి
ఒంటేలు గెంట దాకా సాగిన ఓంకార నాదం
ఖాసింసా కర్ర మిఠాయి గణగణతో
సినిమా బండి టక్కు టమారంతో
సాకుసాకై సాగి పులుసై ఎగిరి
కాలువగట్టు మీంచీ తాటితోపు లోంచీ
జామ కొమ్మ మీంచీ జాజిపూల మీంచీ
చెరువు కట్టెక్కి చేపపిల్లయ్యే కాలం!
బ్రరెల్లి కాస్తున్న బుల్లెమ్మతో గుమ్మడిపూలు కోసీ
గోరింటాకు రూపీ కోతి కొమ్మంచాడీ
రాధమ్మ ప్రియుడై రాయబారం నడిపీ
అలిపీ, సొలిపీ అమ్మ ఒడి చేరే బాల్యం!
పడమటి దిక్కున పొదలో జారే పచ్చని పండూ
మబ్బుల ఆకుల మాటున దాగిన వెలుగుల పువ్వూ



గడ్డ చేతుల కొడవలి కందక-గంతులు
వేసే చాపల్యం!
అదే పోతగా బడి నుంచి మాయమైన
ఆనాటి రూపం
మళ్ళీ దసరాకి మారుతై వస్తుంది
వీధి వీధీ విల్లంబుతో తిరిగి
"అయ్యవారికి చాలు అయిదు వరహాలు
పిల్లవాండ్రకు చాలు పప్పు బెల్లాలం"టు
గంధపడితోటి గమ్మత్తు చేస్తుంది
మధురామభూతులలో ముంచెత్తుతుంది!

* * *

లేబ్రాయపు మువ్వల సవ్వడి
ఆనందం ఆశ్చర్యం వెదజల్లే పుప్పొడి
ఎప్పటికీ మరపురాని గుడి—వీధిబడి!!

—జిప్సీ

నాకు హాయిగా వుండాలని..." నవ్వుతూ అంటున్న మణి మాటల్లో గల నిజం నిజానికి ఉంటు సూర్యం పళ్లందగ్గర మంచి లేవ బోయాడు.

"మూర్తి గారూ మీ ముద్దుల కొడుకు గురించి తెలుసుకో వలసిన విషయాలు చాలా వున్నాయి."

తనని పేరు పెట్టి ఆ పిల్ల పిల్చే సరికి మూర్తి గారికి తాటి ప్రమాణాన కోపం వచ్చింది, కాని మళ్లీ సర్దుకుని "ఏం చేశావురా- వెధవా?" అడిగారు.

"అతను చెప్పడండి అర్ధరాత్రి మంచి నిషాలో యిద్దరు ఫ్రెండ్సు తోనచ్చి- ప్రేమ భిక్ష పెట్టమని నాకాళ్ళు పట్టుకుని... ఏం సూర్యం? నేను నీకోసం పడి చచ్చిపోతాన్నానని- ఇంగ్లీషులో కోతలు కోశావ్ జ్ఞాపకం వుందా? నాకు యింగ్లీషు రాదని..."

"యూ బిచ్..."

"సరిగ్గా యిదే మాట్లు ఆ రాత్రి వాడాడండి- తన ఫ్రెండ్సుతో నేను సినిమాకి రాలేదని. ఇంట్లో తెలియ కుండా తీసుకెడ్తానని ఎన్ని సార్లు ప్రతిమాలు కున్నాడో మీ నాన్న గారికి చెప్పు?"

"యూ-యూ- స్కౌండ్రల్ పళ్ళు బిగించి అరుస్తున్నాడు సూర్యం.

"మీ పేరు పెట్టి పిలిస్తే మీకంత కోపం వచ్చిందే. నన్ను బిచ్ సిక్వెన్స్ అని, మీ సూర్యం అన్నప్పుడు నాకెంత కోపం వచ్చి వుండాలి? వంట మనిషిని ఎవరూ లేనిదాన్ని అని, నా వెంట బడి యిల్చింది పెట్టే". ఆగింది మణి.

"మేము పూరు కుంటామా?" అన్నారు శకుంతలమ్మగారు యింకేమనాలో తెలిక.

"మీరంతా పైన ఏ.సి. రూముల్లో తలుపులు బిగించుకు పడుకుంటారు. పగలంతా బండ చాకిరీ చేసి, వండి వార్చిన నేను ఎక్కడ పడుకున్నాను, ఎలా పడుకున్నాను ఆలోచించారా? మీ ముద్దుల కొడుకు తాగి అర్ధరాత్రి వస్తే అన్నం పెట్టమని పురమాయించారే- మీ బిడ్డ అయితే అలా చేయనిస్తారా?"

"నువ్వు ఆదీ ఎలా ఒకటవుతారు?"

"మరి మీరే అన్నారుగా కన్న బిడ్డలా చూసుకున్నానని"

"ఇంతకీ నువ్వెందుకు వెళ్లి పోతానంటున్నావో అర్థం కావడం లేదు. నీకేం కష్టమో చెప్పు జీతం చాలటం లేదా? సూర్యాన్ని నేను కట్టుదిట్టంలో పెడతాను." ప్రతిమాలుతున్న ధోరణిలో మూర్తిగారు

# ముల్లుకీ మనసుంది

ముల్లు ఎన్నడూ గుచ్చుకోవాలనుకోదు
మృదుత్వపు మందారాలొలికించే
శిలలాటి మనిషే దాని గుండెల్ని చీల్చుతాడు
ఒంటినిండా మేకుల్లాంటి
ముళ్ళు కుక్కుకున్న బ్రహ్మజెముడు
కలలో కూడా గుచ్చాలనుకోదు
సుతిమెత్తని పూలతో ఒళ్ళంతా
సింగారించుకుని మధువులొలికే
కొత్తపెళ్ళికూతుర్లా ఓ ముద్దు కోసం
అంతులేని వసంతాల నిరీక్షణ-
గులాబీముళ్ళు రక్కాలని అనుకోవు
ఈ సృష్టి సౌందర్యపు చినుకుల్లో
కొన్ని క్షణాలిలాగే తడవనీయమని
చెమర్చిన పుష్పనయనాలతో
వేడుకుంటూ వుంటాయి
తన కడుపున పెంచుకున్న
చిరుకొమ్మను ఖూనీ చేస్తే తప్ప
తుమ్మముల్లు విరుచుకు పడదు
తన పువ్వుల్తో పృథ్విపై ముగ్గులు
పెడుతూ పేరంటాల్లా ఉండాలని-
మానవ సంఘంలో ఒకర్నొకరు
హతమార్చుకుంటారేగాని
చెట్లు సంఘ మానవ ప్రాభవాన్నే
కాంక్షిస్తూ బలైపోతూ ఉంది
మనిషికి మనసుండక పోవచ్చు
ముల్లుకి మనసుంది.

—సింహమూర్తి

అడుగుతూంటే మణికి నవ్వొచ్చింది.

అప్పటి దాకా పట్టనట్లు వూరుకున్న అరుణ" మణీ నా గదిలో నదుకుందువుగాని కింద నీకు సేఫ్టీ లేక పోతే -" అంది.

"ఇలా అడగడంలో నా మీద గల జాలా? లేక రేపటి నుంచి మీ విడిచిన చీరెలు మడత పెట్టే మనిషి వుండదని భయమా?" అడిగింది మణి కాస్త హేళనగా.

"మణీ- నువ్వు హద్దులు మీరుతున్నావేమో"

"ఏం మీరు హద్దులు మీరలేదా? డ్యూటీ చేసి అలిసి పోయానంటూ- విడిచిన చీర నా మొహాన ఎన్నిసార్లు విసిరారు? జ్ఞాపకం తెచ్చుకో—"

"నిన్నెవరు మడత పెట్టమన్నారు.?"

"నాకు రాని సీటు మెడిసిన్‌లో నీకు వచ్చిందనే గౌరవంతో..."

"నువ్వు కాలేజీలో" అందరూ ఒక్కసారి ఏక కంఠంతో అడిగారు.

"ఏం? నేను కాలేజీలో చదువుకో కూడదా? ఆ అర్హత నాకు లేదా?"

"వంట, వంట"

"వంట చెయ్యడం నేను నామోషీగా అనుకోటం లేదు."

"మరి మరి ఈ పనికి" మాటలకి తడుము కుంటూ అడిగింది అరుణ.

"ఏం మినిష్టరు కొడుకు మినిష్టరు, డాక్టర్ కొడుకు డాక్టరు అవుదామను కున్నపుడు వంట మనిషి కూతురు వంట మనిషి అవడంలో తప్పేమిటి?"

"అదికాదు మరీ మెడిసిన్‌లో సీటు..." "అదా నేను యస్.సీ ని. అందుకని మెరిట్ వున్నా, ఎనభై ఎనిమిది పర్సెంట్ వచ్చినా, పోదిలోకి రాకుండా పోయాను.

"అన్యాయం-" అంది అరుణ.

"న్యాయం ఎక్కడుంది? డిగ్రీ చేతిలో పెట్టుకుని ఎక్కే గుమ్మం దిగే గుమ్మం సెల్ఫ్ గరల్‌గా కూడా నాకు జాబ్ దొరక లేదు. వంట పనే లాభం అని పించింది. వుంటానికి చోటు, తిండి ఖర్చు వుండదు. జీతం జీతంగా మిగుల్తుంది-" అంది చాలా మామూలుగా మణి.

టేబుల్ చుట్టూ వున్న అందరికీ ఏదో గిల్టీగా తప్పు చేసినట్లుగా వుంది. శకుంతలమ్మ గారికి ఇంగ్లీషులో సంతకం పెట్టటం దాకే వచ్చు. పెద్ద కోడలు టెన్త్ పాసయింది. కూతురు అదీ లేదు. మార్యం బి.కామ్. పూర్తి చెయ్యలేదు. తండ్రి బిజినెస్‌లోకి మారుదామని చూస్తున్నాడు. అరుణ తప్ప ఆ యింట్లో ఎవరూ గ్రాడ్యుయేషన్ దాకా రాలేదు. అట్లాంటిది డిగ్రీ పుచ్చుకున్న ఒక పిల్ల యిన్నాళ్ళ నుంచి తమ యింట్లో వంట వండి, ఎంగిలి పళ్లాలు ఎత్తి...

"మీకు జాబ్ దొరికిందా?" అడిగాడు మూర్తి గారి పెద్ద కొడుకు. అతను మిత భాషి భార్యకి భయపడ్తాడని అందరూ అంటూంటారు.

"అమ్మయ్యో, మీ రొక్కరే నా గురించి నన్నో మనిషిని ఆలోచించారు. మిగతా వాళ్లకి వంట మనిషి వుండదనే బాధ తప్పింది, నేను" ఆగి పోయింది మణి.

"నీ ఎరికలో ఎవరన్నా వంట మనిషి వుంటే చెప్పు పోనీ మీ అమ్మ వస్తుందేమో-" అడిగింది. శకుంతలమ్మగారు

"మా అమ్మరాదు"

"ఏం? కావాలంటే యింకో వంద ఎక్కు నిస్తాము. రోజూ యింటి కెళ్లి పోవచ్చు" అంది మళ్లీ.

"రాదు. నాతో అమ్మానాన్నా యిద్దర్నీ గుంటూరు తీసుకెళ్లి పోతున్నాను"

"నీ కొచ్చే జీతం చాల్తుందా?" అడిగారు మూర్తిగారు.

"చాలుతుంది. ఆంధ్రా బ్యాంకులో క్లర్కు పోస్టుకి సెలక్టయ్యాను-" అంది మణి చాలా తాపీగా.

అందరి నోళ్ళూ కప్పల్లా తెరుచుకుపోయాయి.

"నువ్వేం చదివావో చెప్పావుకాదు. ఇంత చదువుకున్నట్లు చెప్పలేదేం?" అప్పటి దాకా నోరు తెరవని పెద్దల్లుడు అడిగాడు.

"చెపితే ఏం చేసే వారు? వంటిల్లు ఎ.సి. చేసే వారా? వంట చెయ్యటానికి వచ్చాను. నా వంట మీకు వచ్చిందో లేదో ముఖ్యంగాని నా డిగ్రీ కాదు" అంది మణి.

"నేను మొదటి రోజునే అడిగాను. ఏం చదువుకున్నావని. జార్జికి తెలిసే వుంటుంది. తెలిసి కూడా దాచి పెట్టాడు." అంది శకుంతలమ్మగారు.

"మెడికల్ ఎంట్రెన్స్ రాంకు వచ్చిందిగానీ, సీటు రాలేదు. ఎందుకు రాలేదో మీ అందరికీ తెలుసు. డొనేషన్లు కట్టడానికి మా దగ్గర డబ్బు లేదు. బాంక్ పరీక్ష రాశాను. ఎపాయింట్ మెంట్ వచ్చేదాకా వూరికే కూర్చోటం ఎందుకని వంట కొచ్చాను." అంది మణి చాలా సహజంగా.

"మణీ- మరి మా సంగతి ఎలా?" అడిగింది శకుంతలమ్మగారు. ఆవిడకు చీకట్లు కమ్ముకున్నట్లు గా వుంది.

"మీ సంగతితప్ప ఎదుటి వాళ్ల సంగతి ఆలోచించరేం?. మీకు జీతం యివ్వడం తెలుసుగాని పని వాళ్లని మనుషులుగా చూడటం చేతకాదు" అంది మణి కాస్త కఠినంగానే అయితే శకుంతలమ్మ గారికి కోపం రాలేదు. అంతరాంతరాల్లో ఆ అమ్మాయి అంతస్తు అప్పుడే పెరిగిపోయింది.

"నీకు తెలిసిన వాళ్ళు ఎవరైనా వుంటే చెప్పు" అన్నారు మూర్తిగారు.

"చెప్పటానికేం చెపుతాను. మీరంతా మారితే తప్ప ఎవరూ వుండరు. మీ యింట్లో ఒక్క వంట మనిషి నిలవదని జార్జి చెప్పినపుడు అసలు కారణం కనుక్కుందామనీ- నా అవసరమూ రెండు కలిసొస్తాయని చేరాను. మీకు అథారిటీ చెయ్యడం తప్ప మనిషిని మనిషిగా చూడగల శక్తిలేదు. అది వచ్చాక చెప్పండి, మంచి మనిషిని కుదిర్చి పెడ్తాను" అంది మణి పెరుగు వడ్డిస్తూ.

పెరుగు కమ్మగా వుంది. కాని నోళ్ళకి ఆ పెరుగు ముద్దలు గొంతులోంచి దిగడం లేదు. మణిని చూస్తుంటే సిగ్గు, భయం. ఎక్కడో మనసు పొరల వెనక ఈర్ష్య, దాని ననుకుని ఎడ్మిరేషన్.

ఎంగిలి పళ్లాలు ఎవరికి వారు తియ్యబోతుంటే, "ఇది మీ పనికాదు- నా పని" అంటూ పళ్ళాలు తియ్యనివ్వని మణి మాటనికాదని తోసిపుచ్చే ధైర్యం కూడా లేకపోయింది. పట్టుబడిన దొంగల్లాగా, మేడ మీదకు జారుకున్నారు ఎక్కడి వాళ్లక్కడ. మణి టామీకి పెట్టడానికి పెరుగు అన్నం కలిపి, తనలో తను నవ్వుకుంటూ, దాన్ని పేరు పెట్టి పిల్చింది. టామీ ఎప్పటిలాగా తోకాడించుకుంటూ- గబ గబా వచ్చింది. కుయ్ కుయ్' మంటూ "పదేళ్లయినా యిది నన్ను మర్చిపోదు. కాని ఈ యింట్లో వాళ్ళు-? తెల్లారితే నేను గుర్తుండను. ఈ అధ్యాయం యిక్కడితో ముగిసి పోయింది." అనుకుంది మణి టామీ వంక ఆర్ద్రతతో చూస్తూ.